


# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక
సంపుటి: 16 సంచిక: 302 ఎడిటర్: కె.యువరాజ్ బుధవారం 12-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన ధూప దీప నైవేద్య అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షులు



**నాగార్జునసాగర్, ఆగస్టు 11 (వన్‌నేషన్):** తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద నిర్వహించిన వరుణ యాగానికి ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అన్నావజ్జల ప్రసాద్ శర్మ ముఖ్యమంత్రిని కలిసి అర్చకుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమక్షంలో ముఖ్యమంత్రికి అందించిన వినతిపత్రంలో ధూప దీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పే స్కేల్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేగ్గళం సంతోష్ శాస్త్రి, కోశాధికారి గాండ్ల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి. వెంకటద్రి స్వామి, ఫౌండర్ ట్రస్టీ సభ్యులు మునగలేటి రమేష్ శర్మ, ఓరుగంటి మాధవాచార్యులు, జంగం మహే ష్, శ్రీరంగం గోపికృష్ణమా చార్యులు, మరింగంటి భార్గవాచార్యులు, వి. శ్రీనివాస మూర్తి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ధూప దీప నైవేద్య అర్చక కుటుంబాల తరపున రేవంత్‌రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, కమిషనర్ హనుమంతరావులకు సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా చైతన్యపురి బిఆర్ఎస్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు




**చైతన్యపురి; ఆగస్టు 11 (వన్ నేషన్) :** సామాజిక సేవలో ఎప్పుడు ముందుంటానని చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ జన్మదిన పురస్కరించుకొని చైతన్యపురి లోని వారి నివాసం వద్ద మెగా హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్ శ్రేయోభిలాషులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, జిన్నారం విఠల్ రెడ్డి, సాగర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రకాష్, కోసం సత్యనారాయణ, జక్కిడి మల్లారెడ్డి, తూర్పాటి చిరంజీవి, తోట శ్రీనివాస్ యాదవ్, లింగల రాహుల్ గౌడ్, చెనగోని రవీందర్ గౌడ్, నిఖిల్ గౌడ్, లక్కీ గౌడ్, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, పోచబోయిన సురేష్ యాదవ్, తోట సురేష్ యాదవ్, తోట గోపాల్ యాదవ్, గొల్ల శ్రీనివాస్ యాదవ్, సునీల్ గౌడ్, విజయ్ కుమార్, తోట రాజు యాదవ్, ఎలవర్తి రాజేష్, తోట మహేందర్ యాదవ్, రాములు యాదవ్, బిఆర్ఎస్ అభిమానులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేయించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 11 (వన్ నేషన్) :** బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని ఎస్.కె.డి నందు నివాసం ఉండే ప్రసాద్ ఊపిరితిత్తులకు సంబందించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క కుటుంబ సభ్యులు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని సంప్రదించారు. స్పందించిన సుధీర్ రెడ్డి వారి చికిత్సకు అవసరమైన వివరాలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దరఖాస్తు చేయించారు.దానికి గాను రూ.2,60,000 (రెండు లక్షల అరవై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ మంజూరు కాగా ఆ చెక్కును బాధిత భార్య ధనలక్ష్మి కి అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడం తమకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక మంది పేద కుటుంబాలకు సహాయం చేసే అవకాశం లభించిందన్నారు. చికిత్స కోసం చెక్కు అందించడంలో ఆయన చూపిన మద్దతు జీవితాంతం మరువలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారస నాయకులు చెన్నగోని శ్రీధర్ గౌడ్,పండల రాజశేఖర్,మంద రాజశేఖర్ రెడ్డి,నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్‌లో సోలిటైర్ ఫిట్‌నెస్ నుంచి సోలిటైర్ జిమ్‌గా కొత్త రూపం

### నాగోల్‌లో గ్రాండ్ ఓపెనింగ్‌తో కొత్త అధ్యాయానికి శ్రీకారం



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 11 (వన్ నేషన్) :** హైదరాబాద్ ఫిట్‌నెస్ రంగంలో 2014 నుంచి విశ్వసనీయమైన పేరుగా కొనసాగుతున్న సోలిటైర్, ఇప్పుడు సోలిటైర్ ఫిట్‌నెస్ నుంచి సోలిటైర్ జిమ్‌గా కొత్త అధ్యాయంలోకి అడుగుపెడుతోంది. నూతన గుర్తింపు, అప్‌గ్రేడ్ చేసిన ఫిట్‌నెస్ అనుభవంతో సోలిటైర్ జిమ్ నాగోల్‌ను ఆగస్టు 10, 2026 న ఘనంగా ప్రారంభించింది.

గణనీయమైన రీనోవేషన్ మరియు అప్‌గ్రేడ్ తర్వాత నాగోల్‌లోని ఈ ఫెసిలిటీ, సోలిటైర్ చేపట్టిన విస్తృత బ్రాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో తొలి కీలక అడుగుగా నిలుస్తోంది. కొత్త సోలిటైర్ జిమ్ మరింత ఆధునిక, ప్రొఫెషనల్ మరియు అనుభూతి ఆధారిత ఫిట్‌నెస్ వాతావరణాన్ని అందిస్తోంది. అప్‌గ్రేడ్ చేసిన ఫిట్‌నెస్ పరికరాలు, మెరుగైన ట్రైనింగ్ స్పేస్‌లు, ప్రొఫెషనల్ గైడెన్స్‌తో పాటు సభ్యులకు మరింత మెరుగైన అనుభవాన్ని అందిస్తోంది.

సోలిటైర్ జిమ్ నాగోల్ ప్రారంభం కేవలం ఒక అప్‌గ్రేడ్ చేసిన ఫెసిలిటీ ప్రారంభం మాత్రమే కాదు; ఇది సోలిటైర్ బ్రాండ్ మరియు విస్తరిస్తున్న ఫిట్‌నెస్ కమ్యూనిటీకి కొత్త శకానికి నాంది. కావాలంటే దీన్ని తెలుగు న్యూస్‌పేపర్ ప్రెస్ రిలీజ్ స్టైల్‌లో మరింత సహజమైన, జర్నలిస్టిక్ తెలుగులో కూడా మార్చగలను.

## రెడీ టూ సర్వ్' వృద్ధాశ్రమానికి అండగా అర్గానో సాఫ్ట్‌వేర్

**-9 నెలలుగా క్రమం తప్పని సేవలు - ప్రతి నెలా డైపర్లు, గ్రాసరీ సరుకుల అందజేత - కార్పొరేట్ సామాజిక బాధ్యతకు ఆదర్శంగా నిలుస్తున్న సంస్థ**



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 11 (వన్ నేషన్) :** సమాజంలో ఆదరణకు దూరమై, చివరి దశలో తోడూ నీడ కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. ఈ బాధ్యతను కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తూ ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ అర్గానో సాఫ్ట్‌వేర్ తన సేవా దృక్పథాన్ని చాటుకుంటోంది. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వనస్థలిపురంలోని 'రెడీ టూ సర్వ్' వృద్ధాశ్రమానికి గత తొమ్మిది నెలలుగా నిరంతర సహాయాన్ని అందిస్తూ ఆశ్రమంలోని వృద్ధులకు కొండంత భరోసాగా నిలుస్తోంది. తమ అవసరాలను గుర్తించి అడిగిన వెంటనే స్పందించడంతో పాటు, గత తొమ్మిది నెలలుగా క్రమం తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తున్న అర్గానో సాఫ్ట్‌వేర్ యాజమాన్యానికి 'రెడీ టూ సర్వ్' నిర్వాహకులు పెద్ది శంకర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ తరపున ఆశ్రమానికి వచ్చి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న కౌశిక్ మాదిరాజు, విశాల్ సిద్ధి, శ్రీకాంత్ గుడ్డేటి, గౌతమ్ బొగ్గరపు తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వృద్ధులకు అవసరమైన నిత్యావసరాలను అందించడం నుంచి వారి నివాస ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించడం వరకు అర్గానో సాఫ్ట్‌వేర్ చూపుతున్న చొరవ.. మరిన్ని కార్పొరేట్ సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడానికి స్ఫూర్తినిచ్చేలా ఉంది.



# లయన్ కె. యాదయ్య గౌడ్ కి లయన్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ 2025- 26 తో ఘన సత్కారం




ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 11 (వన్ నేషన్): లయన్స్ డిస్ట్రిక్ట్ 320 ఎ లో గ్లోబల్ ఎక్స్‌టెన్షన్ టీమ్ కోఆర్డినేటర్‌గా విశిష్ట సేవలందిస్తూ, లయనిజం అభివృద్ధి మరియు విస్తరణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన లయన్ కె. యాదయ్య గౌడ్ కి ప్రతిష్ఠాత్మకమైన "లయన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు 2025--26" లభించింది. లయన్స్ డిస్ట్రిక్ట్ 320 ఎలో కొత్త లయన్స్ క్లబ్‌ల ఏర్పాటు, సభ్యత్వ విస్తరణ, నాయకత్వ అభివృద్ధి, కొత్త సభ్యులను లయనిజం వైపు ఆకర్షించడం వంటి కార్యక్రమాల్లో ఆయన చూపిన అసాధారణమైన చొరవ, అంకితభావం, నాయకత్వ ప్రతిభ మరియు నిరంతర కృషికి గుర్తింపుగా ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం,డా.గడ్డం మహేంద్ర కుమార్ రెడ్డి, 2025-26, గవర్నర్ అందజేశారు. జి.ఈ.టి కోఆర్డినేటర్‌గా లయన్ కె. యాదయ్య గౌడ్ కొత్త క్లబ్‌ల ఏర్పాటును ఒక బాధ్యతగా మాత్రమే కాకుండా, "లయనిజాన్ని మరింత విస్తరించి... మరింత మంది చేత సేవ చేయించాలి" అనే మహోన్నత లక్ష్యంతో ముందుకు తీసుకెళ్లారు. కొత్త క్లబ్‌ల ఏర్పాటుకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తూ, సభ్యులను ప్రోత్సహిస్తూ, క్లబ్ నాయకులను సమన్వయం చేస్తూ జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. నా సేవలు గుర్తించి నన్ను ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపిక చేసిన డా.మహేంద్ర కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు.

## కాచిగూడ నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి దంపతులు



హైదరాబాద్, ఆగస్టు 11 (వన్‌నేషన్): కాచిగూడలోని నల్లపోచమ్మ అమ్మవారి ఆలయాన్ని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్‌లో టెస్టుల దందా..!

హైదరాబాద్, ఆగస్టు 11 (వన్‌నేషన్): ప్రైవేట్ ఆసుపత్రుల్లో అవసరం లేని వైద్య పరీక్షలు, తప్పుడు మెడికల్ రిపోర్టులు వస్తున్నాయన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. కొన్ని చోట్ల అవసరం లేకపోయినా పరీక్షలు చేయించడం, ఖరీదైన చికిత్సలు లేదా అనవసర సర్జరీలకు ప్రోత్సహించడం వంటి ఆరోపణలు తెరపైకి వస్తున్నాయి. రోగుల ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి వ్యవహారాలపై కఠిన పర్యవేక్షణ అవసరం అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఇలాంటి వ్యవహారాలను నియంత్రించేందుకు ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలా? LIKE --- కఠిన చర్యలు తీసుకోవాలి అనుకుంటే DISLIKE --- ఏకీభవించకపోతే COMMENT --- మీ అభిప్రాయం చెప్పండి SHARE --- ఈ సమస్యపై అవగాహన కల్పించండి.

## అమ్మవారి దర్శనంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 11 (వన్ నేషన్): ఆషాఢమాసం బోనాల పండుగ సందర్భంగా బీడీఎల్ కాలనీలో నిర్వహించిన బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగింది. భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించిన బోనాల వేడుకల్లో పాల్గొని కాలనీ ప్రజలతో ఆత్మీయంగా గడపడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ అందరికీ ఆషాఢ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం బీజేపీ ధార్మిక సెల్ రంగా రెడ్డి జిల్లా కన్వీనర్ కళ్లెం శంకర్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందా చారి , నాయకులు ఇట్టబోయిన నర్సింహా జంగా రెడ్డి, , కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి మరియు సంక్షేమ సంఘం సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్‌నగర్‌లో బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 11 (వన్ నేషన్): వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్ట రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గాని శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో కలిసి స్ట్రామ్ వాటర్ లైన్స్ పనులను పరిశీలించిన

# ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 11 (వన్ నేషన్): ఎస్.ఎన్.డీ.పీ. పనుల్లో భాగంగా సాగర్ రింగ్ రోడ్డు వద్ద జరుగుతున్న స్ట్రామ్ వాటర్ లైన్స్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం స్ట్రామ్ వాటర్ లైన్స్ పనుల కారణంగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టడం జరిగిందని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

సాగర్ రింగ్ రోడ్డు వద్ద నిర్మిస్తున్న ఈ స్ట్రామ్ వాటర్ లైన్స్‌ను బైరామల్‌గూడ చెరువు వద్ద ఇప్పటికే నిర్మించిన స్ట్రామ్ వాటర్ డ్రైన్‌కు అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పనులు సకాలంలో పూర్తయితే వర్షాకాలంలో వరద నీటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలు కాలనీలకు శాశ్వత పరిష్కారం లభించి, వరద నీటి సమస్య నుంచి పూర్తిస్థాయిలో విముక్తి లభించే అవకాశం ఉందని అన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. రోహిణి, ఈ.ఈ. మాధవిలత, నాయకులు గండికోట శ్రీనాథ్, రవి ముదిరాజ్, చంద్రశేఖర్ రెడ్డి, ముద్ద కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర చేనేత సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన

# వేడుకల్లో పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి



ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 11 (వన్ నేషన్): జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి అర్బన్ జిల్లా వనస్థలిపురంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర చేనేత సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వా లక్ష్మీ నర్సయ్య, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ నాయకులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి, స్వావలంబన, స్వదేశీ భావనకు చేనేత రంగం ప్రతీక అని అన్నారు. తరతరాలుగా తమ శ్రమ, నైపుణ్యంతో భారతీయ వస్త్ర సంపదను ప్రపంచానికి చాటిచెబుతున్న నేతన్నల సేవలు అభినందనీయమని తెలిపారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో "వోకల్ ఫర్ లోకల్", "ఆత్మనిర్భర్ భారత్", "మేక్ ఇన్ ఇండియా" వంటి కార్యక్రమాల ద్వారా స్వదేశీ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పెరిగిందని, చేనేత కార్మికుల ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు విస్తరిస్తున్నాయని తెలిపారు.

ప్రతి భారతీయుడు చేనేత వస్త్రాలను ఆదరించి, వినియోగించడం ద్వారా నేతన్నల శ్రమను గౌరవించాలని పిలుపునిచ్చారు. స్వదేశీని ఆదరించడం అంటే దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, మన గొప్ప భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడమేనని అన్నారు.

# ఆదివాసీల హక్కులను కాపాడుదామా

**- డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదెన్న - ఎరుకల కాలనీకి ఏకలవ్య నగర్ గా నామకరణం చేయాలి - ఘనంగా అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం**



ఎమ్మిగనూరు, ఆగస్టు 11 (వన్‌నేషన్): అడవిని, ప్రకృతిని నమ్ముకొని బతికే ఆదివాసుల సంస్కృతిని వారి హక్కులను కాపాడుకోవాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరి కోట ఆదెన్న, దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు, ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్ లు పిలుపునిచ్చారు. ఆదివారం అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం ను ఎరుకల కాలనీ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరుకుల సామాజిక వర్గానికి చెందిన మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జల్, జంగల్,జమీన్ (నీరు,అడవి,భూమి) అనేది కేవలం నినాదం కాదని వారి జీవన విధానం అని పేర్కొన్నారు. గిరిజనులైన ఆదివాసీల జాతికి చెందిన బిర్సా ముండా, కొమురం భీం, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయులు ఆదివాసుల హక్కుల కోసం, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఎదురొడ్డి గిరిజనులను ఏకం చేసిన గొప్ప దార్శనికులని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత జాగృతి అధ్యక్షులు రోజా ఆర్ట్స్ ఉసేని, ఎరుకుల హక్కుల పోరాట సమితి నాయకులు పోలా వెంకటేష్ ఎరుకల, మహిళలు పోలా ఎరుకల సుబ్బమ్మ, ఎరుకల సుంకమ్మ, ఎరుకల మారెక్క, ఎరుకల జగన్నాథ్ సుబ్బమ్మ, ఎరుకల నాగమ్మ, ఎరుకల మోపిరి నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఏకలవ్య నగర్ గా నామకరణం బోర్డు వేయాలి: కదిరికోట ఆదెన్న

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని మున్సిపల్ 7వ వార్డులో గల ఎరుకల కాలనీకి ఆదివాసుల ఆరాధ్య దైవమైన ఏకలవ్యుని పేరుతో "ఏకలవ్య నగర్"గా నామకరణం చేస్తూ... మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ఆమోదం జరిగిందని ఈ తీర్మానం మేరకు ఎరుకల కాలనీకి "ఏకలవ్య నగర్" గా బోర్డు నిర్మించి వారి ఆత్మ గౌరవాన్ని నిలపాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరి కోట ఆదెన్న మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ని కోరారు.

# జెన్ జీ... యువశక్తి ఎనలేని శక్తి!

## - యువతే దేశ భవిష్యత్తు.. సృజనాత్మకతతో ప్రపంచానికి దిశానిర్దేశం

నేటి యువతే రేపటి భారతం. ఆలోచనలో వేగం.. ఆచరణలో చురుకుదనం.. సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు.. సరికొత్త ఆవిష్కరణలపై ఆసక్తి.. ఇవన్నీ కలగలిసిన తరం జెన్ జీ. అపారమైన యువశక్తి భారత్‌కు ఉన్న అతిపెద్ద బలం. ఈ శక్తిని సక్రమంగా వినియోగించుకోగలిగితే దేశాభివృద్ధి వేగం మరింత పెరగడం ఖాయం. భారత్ ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశాల్లో అగ్రస్థానంలో ఉంది. 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయసున్న యువత దేశ జనాభాలో సుమారు 27 శాతం. వీరి సంఖ్య 37.1 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. మరోవైపు 35 ఏళ్లలోపు వయసున్నవారు దేశ జనాభాలో దాదాపు 65-66 శాతం వరకు ఉన్నారు. అంటే భారత్ నేడు యువదేశం. దేశ సగటు వయసు కూడా కేవలం 28-29 ఏళ్ల మధ్యే ఉండటం విశేషం.

### యువతే అభివృద్ధికి చోదకశక్తి...

ఏ దేశానికైనా మానవ వనరులే అత్యంత విలువైన సంపద. ముఖ్యంగా విద్యావంతులైన యువత దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుంది. విజ్ఞానం, సాంకేతికత, పరిశోధన, పారిశ్రామిక రంగం, సేవలు, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ యువత కీలక పాత్ర పోషించగలదు. విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకున్న యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడటమే కాకుండా.. ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ఎదగాలి. స్టార్టప్‌లు, నూతన ఆవిష్కరణలు, డిజిటల్ సేవలు, కృత్రిమ మేధ, అంతరిక్ష పరిశోధన వంటి ఆధునిక రంగాల్లో యువత ఇప్పటికే తమ ప్రతిభను చాటుతోంది.

### సంకల్పిస్తే సాధ్యం కానిది లేదు!

యువతలో ఉండే ఉత్సాహం, పట్టుదల, సాహసం, సృజనాత్మకతకు హద్దులు ఉండవు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని కోసం నిరంతరం శ్రమిస్తే సాధించలేనిది ఏదీ లేదనే నమ్మకం యువతలో ఉండాలి. అవకాశాలు లేవని నిరాశ చెందడం కంటే.. అవకాశాలను సృష్టించుకోవడమే నేటి తరం లక్ష్యంగా పెట్టుకోవాలి. సమస్యలను చూసి వెనక్కి తగ్గకుండా.. వాటికి పరిష్కారాలు చూపించే తరం ఎదగాలి.

### బాధ్యతతో యువత ముందడుగు వేయాలి...

యువశక్తి కేవలం ఉత్సాహం, ఆవేశం మాత్రమే కాదు.. అది బాధ్యత కూడా. దేశం పట్ల బాధ్యత, సమాజం పట్ల బాధ్యత, పర్యావరణం పట్ల బాధ్యత, భవిష్యత్ తరాల పట్ల బాధ్యత యువత గుర్తించాలి. మాదకద్రవ్యాలు, హింస, తప్పుడు సమాచార ప్రచారం, సైబర్ మోసాలు, సమయాన్ని వృథా చేసే అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, నైపుణ్యం, ఆరోగ్యం, సృజనాత్మకత వైపు అడుగులు వేయాలి. యువత ఆలోచన మారితే దేశ దిశ మారుతుంది. యువత అడుగు ముందుకు వేస్తే దేశం ముందుకు సాగుతుంది. యువత సంకల్పిస్తే అసాధ్యమనుకున్న లక్ష్యాలూ సుసాధ్యమే. జనాభా పరంగా భారత్‌కు లభించిన ఈ యువశక్తి.. అభివృద్ధి శక్తిగా మారిన రోజే భారతదేశం ప్రపంచ శక్తిగా మరింత బలంగా ఎదుగుతుంది. అందుకే.. "జెన్ జీ.. యువశక్తి ఎనలేని శక్తి.. ఇదే నేటి భారతానికి అసలైన బలం!"

-సయ్యదా ఆలియా ఇస్మత్
సీనియర్ పాత్రికేయురాలు
సెల్: 8639754985

# తలసాని శ్రీనివాస్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన రాజ్ కుమార్

**బోనాల పండుగ సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజ్ కుమార్**



సనత్ నగర్, ఆగస్టు 11 (వన్‌నేషన్): బోనాల పండుగ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, సిరిసంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆత్మీయంగా ముచ్చటించారు. స్థానికంగా ఉన్న సమస్యలు, ప్రజా సమస్యలు, పార్టీ కార్యక్రమాలపై నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణులకు చట్టసభలలో అవకాశం కల్పించాలి

**ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు**



అమరావతి, ఆగస్టు 11 (వన్‌నేషన్): స్వాతంత్ర సిద్ధించి ఎనిమిది దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ నాయీ బ్రాహ్మణులను ఓట్లు వేసే యంత్రాలుగానే వినియోగించుకుంటున్నారు తప్ప చట్టసభలలో అవకాశాలు కల్పించిన దాఖలాలు లేవని ఆంధ్రప్రదేశ్ లో శాసనమండలి స్థానాలు ఖాళీ అవుతున్న దృష్ట్యా రాజకీయ వ్యవస్థకు గురైన నాయిబ్రాహ్మణులకు చట్టసభలలో అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ నాయిబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు నేడు ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ పాలనలో పద్మశాలి వడ్డెర తదితర బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి ఎక్కువ సామాజిక వర్గానికి రెండు ఎమ్మెల్సీలు ఇవ్వడం జరిగిందని నాయి బ్రాహ్మణులకు మాత్రం ఎమ్మెల్సీ ఇస్తామని చెప్పి హామీ ఇచ్చి కూడా అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి మొండి చేయి చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయిబ్రాహ్మణ మీద హత్యలు దాడులు అత్యాచారయత్నాలు అధికమవుతున్న దృష్ట్యా నాయి బ్రాహ్మణులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరారు.ఐ ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో నాయిబ్రాహ్మణ జేఏసీ గుంటూరు జిల్లా అధ్యక్షులు కోడూరు అంకమ్మరావు గుంటూరు అర్బన్ కమిటీ జేఏసీ ఉపాధ్యక్షులు ఎంపీఎస్ సుబ్బారావు సౌందర్య శాలల సంక్షేమ విభాగం గుంటూరు అర్బన్ కమిటీ అధ్యక్షులు జి భాస్కర్ ఆర్గనైజర్ కే బతేశ్వరరావు ఉన్నారు.

# సాంస్కృతిక శాఖలో నిరుద్యోగ కళాకారులకు అన్యాయం



హైదరాబాద్, ఆగస్టు 11 (వన్‌నేషన్): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పూర్తిగా తెలంగాణ సాంస్కృతిక శాఖ విఫలమైందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బరిగెల రాములు ఆరోపించారు నిరుద్యోగ కళాకారు నుంచి దరఖాస్తు తీసుకుని కళా ప్రదర్శన ఇప్పించడంలో అధికారులు కళాకారుల న్యాయం చేయడం లేదని ఆయన ఆరోపించారు రెండు సంవత్సరాలుగా కళ ప్రదర్శనలు నిర్వహించిన కళాకారులకు ఇప్పటివరకు పారితోషికం ఇప్పించడం లేదని పలు కళాకారులు, ఆయన తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర సాంస్కృత కార్యాలయం చుట్టూ కళాకారులు వచ్చి అధికారుల విన్నవించిన వారికి బిల్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి కళాకారుల గురించి పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి కొత్తగా వచ్చిన సంచాలకులు తమ గోడు పట్టించుకోవడంలేదని కళాకారులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొంతమంది కళాకారులకు నాలుగు, 5 సార్లు ప్రదర్శనలుఇవ్వడానికి అవకాశం కల్పిస్తూ పాత కళాకారులను పక్కన పెట్టుతున్నారని నిరుద్యోగ కళాకారులు తమ ఆవేదన వ్యక్తం చేశారు తమ గోడు ఎవరికి విన్నవించాలో తెలియక కళాకారులు తమ ఆవేదన వెలిబుచ్చుతున్నారు సాంస్కృత శాఖలో కళాకారులకు అవకాశాలు ఇవ్వడానికి గతంలో డైరెక్టర్ ఉన్నప్పుడు చాలామంది కళాకారులకు న్యాయం జరిగిందని ఇప్పుడు తమ గురించి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా డైరెక్టర్ తన వైఖరిని అందరి పట్ల సానుకూలంగా ఉండే విధంగా వ్యవహరించాలని పలువురు కళాకారులు కోరుతున్నారు. ప్రతి పేద కళాకారులకు కళా ప్రదర్శనలు ఇవ్వడంలో న్యాయం చేయాలని పరిగెల రాములు కోరుతున్నారు.

# సూపర్ స్టార్ మహేష్ జన్మదినాన అన్నదానం



ఎమ్మిగనూరు, ఆగస్టు 11 (వన్‌నేషన్): ప్రముఖ దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో పాన్ వరల్డ్ చిత్రం తీయబోతున్న సూపర్ స్టార్ మహేష్ బాబు 51వ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నట్లు ఎమ్మిగనూరు టౌన్ వైడ్ కృష్ణ అండ్ మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు ప్రిన్స్ వహాబ్ తెలిపారు. ఆయన పేరిట పట్టణంలోని వీవర్స్ కాలనీ, శివసర్కిల్, ఆర్టీసీ బస్ స్టాండ్, ఆదోని బైపాస్ రోడ్ లలో వుండే యాచకులకు, పిల్లలకు, పెద్ద కాలువ కోతి కొండ వద్ద గల శ్రీగురుదత్త ఆశ్రమంలో వుండే వృద్ధులకు వెజిటేబుల్ బిర్యాని, పెరుగన్నం పొట్లాలను, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వహాబ్ మాట్లాడుతూ..మహేష్‌బాబు గుండె జబ్బులతో బాధపడుతున్న పలువురు పేదలకు ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో కృష్ణ--మహేష్ అభిమానులు మరింత చురుగ్గా సామాజిక సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అరుణ్, కుమార్, శ్రీనివాసులు, ఆనంద్, నరసింహులు, శివ తదితరులు పాల్గొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా ఆదివాసీలు అభివృద్ధి చెందాలి



ఎమ్మిగనూరు, ఆగస్టు 11 (వన్‌నేషన్): మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికంగా అభివృద్ధి చెందిన నేటి కాలంలో ఆదివాసి యువత అభివృద్ధి పథంలో కొనసాగాలని ఎమ్మిగనూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రసీదుల్లా మాధవరం ఏ.ఎస్సైలు అన్నారు. ఆదివారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం పరమాన్ దొడ్డి తండా గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో తండాలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో తండావాసులకు చట్టాలు వారి హక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మురళీకృష్ణ, కుమార లింగమూర్తి, జగన్మోహన్, మహేశ్వరి, తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శుభాకాంక్షలు తెలిపిన విలేకరులకు మీడియా ప్రతినిధులకు శ్రేయోభిలాషులకు పేరు పేరున ధన్యవాదాలు



భువనగిరి, ఆగస్టు 11 (వన్‌నేషన్): యాదాద్రి భువనగిరి జిల్లా, మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆగస్టు ఎనిమిదిన తన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన పత్రికా విలేకరులకు మీడియా ప్రతినిధులకు శ్రేయోభిలాషులకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. కొందరు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ తాను భారత్ రాష్ట్ర సమితి పార్టీలోనే ఉన్నానని ఉంటామని చెప్పారు.

# ఘనంగా బోనాల వేడుకలు



సనత్‌నగర్,ఆగస్టు 11 (వన్‌నేషన్): ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని శ్రీ శ్రీ శ్రీ పబ్బ అంజనేయ స్వామి, నల్ల పోచమ్మ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కె. భూపాల్‌రెడ్డి (అధ్యక్షుడు), బి. శివశంకర్, ఏ. శ్రీనివాస్ (ఉపాధ్యక్షులు), జి. రాజు, ఆర్.సి. పటేల్, బి. రాజు, మోహన్, రాజేష్, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సీ వెంటనే అమలు చేయాలి- యుటిఎఫ్

## - ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం




**ఎమ్మిగనూరు ఆగస్టు 11 (వన్ నేషన్):** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు దావీదు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారి నాగరాజు, రాష్ట్ర పూర్వ సహాధ్యక్షురాలు నాగమణి,జిల్లా కార్యదర్శులు గుమ్మల బాబు,కౌలన్న డిమాండ్ చేశారు. సోమవారం యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమప్ప సర్కిల్, యుటిఎఫ్ కార్యాలయం దగ్గర జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని,ఆ లోగా మధ్యంతర భృతి 30 శాతం ఇవ్వాలని కోరారు.ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న డీఏ లను వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న పీఆర్సీ,సరెండర్ లీవ్,ఇతర ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని,సర్వీస్ రూల్స్ సమస్య ను పరిష్కరించాలని, సిపిఎస్ ని వెంటనే రద్దు చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగినంత ఉపాధ్యాయులు లేక నాణ్యమైన విద్య అందడం లేదని,వెంటనే ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని కోరారు.చాలా పాఠశాలల్లో తరగతి గదుల కొరత తీవ్రంగా ఉందని, అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని కోరారు.ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుంచి మినహాయించి కేవలం బోధనకే పరిమితం చేయాలని,డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా అధ్యక్షులు యల్లప్ప,మండలాల నాయకులు రవికుమార్,రాజు,భాస్కర్,సుధాకర్,శాంతన్న,శంకర్ నాయక్,రాజన్న, నరసింహులు, ఖాజన్న,పాలాగి,రాజు,నాగేశ్వర రావు పాల్గొన్నారు.

# కార్మిక ఉద్యోగ కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పండి




**ఎమ్మిగనూరు ఆగస్టు 11 (వన్ నేషన్):** కార్మిక ఉద్యోగ కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ పేర్కొన్నారు. సోమవారం ఆగస్టు 10వ తేదీన క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశవ్యాప్తంగా చేపట్టిన కార్మిక కర్షక వ్యవసాయ కార్మికులు కౌలు రైతులు కనీస వేతనాలు 31,000 ఇవ్వాలని రైతన్నలకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని కౌలు రైతులకు సమగ్ర చట్టం చేయాలని స్కీం వర్కర్లకు రెగ్యులర్ చేయాలని దళిత వాడలో సమస్యలను పరిష్కరించాలని ఆగస్టు 10న దేశవ్యాప్త పిలుపుమేరకు ఎమ్మిగనూరు మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ పోస్ట్ ఆఫీస్ కార్యాలయమును దిగ్బంధనం చేయడం జరిగింది. అనంతరం పట్టణ సీఐ పూచి కత్తితో కార్మిక కర్షకులను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏఐటియుసి ఐఎఫ్టియు రైతు సంఘం రైతు కూలి సంఘం కెవిపిఎస్ ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ తాలూకా మండల నాయకులు పట్టణ నాయకులు ఏం అబ్దుల్లా యు రమేష్ బి గోపాల్ బిజేంద్ర కే మాలిక్ బి నాగశిరమణి ఎస్ నాగరాజు నాగేశ్వరమ్మ నీరజ భాగ్యలక్ష్మి సుమిత్ర రంగ లక్ష్మి కే ఇస్మాయిల్ హనుమన్న జయన్న బి కాలప్ప ఎస్ రాజు రంగలక్ష్మి నరసింహులు ఏ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ సభను సక్సెస్ చేసినందుకే నాపై పీడీ యాక్టు పెట్టాలని హరీష్ రావు రాజకీయ కుట్ర చేశాడు



**సంగారెడ్డి ఆగస్టు 11 (వన్ నేషన్):** “2017 సంగారెడ్డి లో రాహుల్ గాంధీ సభ సక్సెస్.. పొలిటికల్ టార్గెట్ జగ్గారెడ్డి “ అనే కోణంలో పోలీసులతో నాపై, నా బంధువులపై విచారణ జరిపించారు. పీడీ యాక్ట్ తో నన్ను ఏడాది పాటు జైలుకు పంపాలని ప్లాన్ చేశారు. నాకు అప్పులు ఇచ్చినవారితో కరపత్రాలు వేయించాలని ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. నేను ఇవ్వాల్సిన డబ్బులను తామే చెల్లిస్తామంటూ స్థానిక ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్ నాయకులు హామీ ఇచ్చారు. ఇన్నాళ్లు ఈ విషయాలను నాలోనే దాచుకున్నాను.. సంగారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు, మీడియా, ప్రజలకు తెలియాలని బయటపెట్టాను. హరీష్ రావును తప్పు పట్టను.. నిందలు వేయను.. సభ సక్సెస్ అయినందుకు కేసీఆర్ సీరియస్ అయితే రాజకీయంగా నన్ను టార్గెట్ చేశాడు. ఇన్నాళ్లు నా ఆట, పాటలనే చూశారు. 2017 లో సంగారెడ్డి లో రాహుల్ గాంధీ సభ విజయవంతం కావడంతో రాజకీయంగా తనను దెబ్బతీసేందుకు హరీష్ రావు కుట్రలు చేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ బీఎల్ఏల సమావేశంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తనపై ఎలాగైనా పీడీ యాక్ట్ పెట్టాలని అప్పటి హోంమంత్రి మహమూద్ అలీ వద్ద సమావేశం నిర్వహించారని, పోలీసులు కూడా తనపై కేసులు పెట్టడం సాధ్యం కాదని చెప్పడంతో చివరకు పాస్‌పోర్ట్ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపారని పేర్కొన్నారు. “నేను ఎన్ని కష్టాలు పడ్డానో నాకు మాత్రమే తెలుసు. రివెంజ్ పాలిటిక్స్ నేను చేయను. ఇప్పటికీ హరీష్‌రావును నేను నిందించడం లేదు. ఆయన తన వ్యూహంలో భాగంగా పని చేశారు” అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. తనపై జరిగిన పరిణామాల గురించి రాహుల్‌గాంధీకి పూర్తిగా తెలియకపోవచ్చుని, అయితే సంగారెడ్డి ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ విషయాలను చెబుతున్నానని జగ్గారెడ్డి అన్నారు.

# మామిళ్లగూడెం నుంచి ఐసీఐసీఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్‌గా అర్వపల్లి అఖిల నాగ రమ్య

**-చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో చదువుతూ.. ఉన్నత స్థాయికి ఎదిగిన యువతి - పిల్లలు పుట్టినప్పుడు కాదు వారు భవిష్యత్తులో అభివృద్ధిలోకి వచ్చినప్పుడే నిజమైన ఆనందం అని నిరూపించిన అర్వపల్లి నగేష్-శ్రీలక్ష్మి**



**ఖమ్మం, ఆగస్టు 11 (వన్‌నేషన్):** మామిళ్లగూడెం లో నివాసం ఉండే మధ్యతరగతి కుటుంబానికి చెందిన అర్వపల్లి నగేష్‌ల కుమార్తె అఖిల నాగరమ్య, చిన్ననాటి నుండే చదువులో ముందుండి,ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పట్టుదలతో, ఉన్నత చదువులు చదివి నేడు దేశంలోనే ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించే స్థాయికి ఎదిగారు. కష్టపడి చదివి, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె విద్యా ప్రస్థానం నిరూపిస్తోంది.

ఎన్ని కష్టాలు ఎదురైనా తన కుమార్తె భవిష్యత్తు బాగుండాలని, ఆర్థికంగా ఎన్నో సమస్యలు తలెత్తిన, కుమార్తెను వెన్ను తట్టి ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించారు తద్వారా అఖిల నాగ రమ్య 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మామిళ్లగూడెంలోని మాంటిస్సోరి ప్రైవేట్ స్కూల్‌లో విద్యనభ్యసించారు.

### తల్లిదండ్రుల ఆనందం

కూతురు చిన్ననాటి నుంచి కష్టపడి చదువుకుని ఉన్నత ఉద్యోగాన్ని సాధించడం పట్ల తల్లిదండ్రులు నగేష్, శ్రీలక్ష్మి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అఖిల నాగ రమ్య భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. మామిళ్లగూడెం నుంచి ప్రారంభమైన అఖిల నాగ రమ్య విద్యా ప్రయాణం.. ఐసీఐసీఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ స్థాయికి చేరుకోవడం నేటి యువతకు స్ఫూర్తిదాయకం.

# డీఎస్సీ బాధితుల గొంతుకగా ఎమ్మిగనూరులో ఎర్రకోట రాజీవ్ రెడ్డి భారీ నిరసన



**ఎమ్మిగనూరు ఆగస్టు 11 MD యూసుఫ్ (వన్ నేషన్):** 2025 మెగా డీఎస్సీలో అక్రమ నియామకాలు, పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలని, నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని, విద్యా దీవెన--వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో సోమవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి లినియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి వేలాది మంది నిరుద్యోగ యువత, విద్యార్థులు, డీఎస్సీ అభ్యర్థులు, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు

శిల్పా ఎస్టేట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ సోమప్ప సర్కిల్ వరకు సాగింది. “డీఎస్సీ బాధితులకు న్యాయం చేయాలి.. నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి.. నారా లోకేష్ డౌన్ డౌన్” అంటూ చేసిన నినాదాలతో ఎమ్మిగనూరు పట్టణం మారుమోగింది. ర్యాలీలో రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు తెర్నేకల్ సురేంద్ర రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు మండల కన్వీనర్‌బ బసిరెడ్డి, రాష్ట్ర మేధావుల ప్రధాన కార్యదర్శి కనకవీడు లక్ష్మీకాంత్ రెడ్డి, ఎంపీపీ కేశన్న, గారు తదితరులు పాల్గొన్నారు

ప్రస్తుతం డీఎస్సీ అంశంపై ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలతో అసలు సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు . వరగా “విద్యార్థుల కోసం.. నిరుద్యోగుల కోసం.. యువత భవిష్యత్తు కోసం.. న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం ఆగదు” అని ఎర్రకోట రాజీవ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, యువజన--విద్యార్థి విభాగాల నాయకులు, గ్రామ, వార్డు కమిటీ ప్రతినిధులు, విద్యార్థులు, యువత, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# “రిఫార్మ్ ఉత్సవ్”పై రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్

**తప్పకుండా. ఒక పేజీలో సరిపోయేలా, అధికారిక ప్రభుత్వ ప్రెస్‌నోట్ శైలిలో సంక్షిప్తంగా రూపొందించాను.**



**హైదరాబాద్, ఆగస్టు 11 (వన్‌నేషన్):** భారత ప్రభుత్వ కేబినెట్ కార్యదర్శి డా. టి.వి. సోమనాథన్ సోమవారం అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన “రిఫార్మ్ ఉత్సవ్ కార్యక్రమం అమలు, కార్యాచరణపై రాష్ట్రాలకు వివరించారు. అక్టోబర్ 2026 నుంచి రిఫార్మ్ ఉత్సవ్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు కేబినెట్ కార్యదర్శి తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలను సేకరించి, వాటిని ఆచరణాత్మక సంస్కరణలుగా మార్చి, నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో పాటు నవీన్ మిట్టల్, స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్, బి. పాపిరెడ్డి, లా సెక్రటరీ, అనుదీప్ దురిశెట్టి, అహ్మద్ నదీమ్, మహేష్ దత్ ఎక్కా, గౌరవ్ ఉప్పల్, శ్రీమతి స్వాతి లక్రా, శ్రీమతి దేవసేన, శ్రీమతి దివ్య దేవరాజన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.